కె.కె.రాజుకు ప్రజా మద్దతు

అభిమతం.. మేలు చేసే గుణం
మాటిస్తే తప్పని వైనం
మనసు మల్లెదనం
పేదలకు సాయం
కష్టం వస్తే పలికే వ్యక్తి
ఉత్తర నియోజకవర్గంలో
రూ.435 కోట్లతో అభివృద్ధి
రూ.3,184 కోట్లతో సంక్షేమ ఫలాలు
నీతి, నిజాయితీకి ఆభరణం
అవినీతి, అక్రమాలకు చాలా దూరం
ఆయనే వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే
అభ్యర్థి కె.కె.రాజు



విష్ణుకుమార్‌రాజు ఎదురీత

ప్రజలను పట్టించుకునే తీరిక ఉండదు
పేదలకు సాయం చేసే ఆలోచనే ఉండదు
ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్నా..
నియోజకవర్గ అభివృద్ధికి చేసింది సున్నా
2019లో ఓడిపోయాక..
ప్రజలకు మొహం చాటేసిన ఘనుడు
ప్రస్తుత ఎన్నికల్లో లేనిపోని రాద్ధాంతం
ప్రత్యర్థిపై నిరాధర ఆరోపణలు
ప్రజలు ఛీకొట్టినా..
నిసిగ్గుగా మళ్లీ ఓట్ల అభ్యర్థన
ఆయనే బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి
పి.విష్ణుకుమార్‌రాజు



ప్రజా సేవలో...

- 'ఉత్తర' ప్రజలను కంటికి రెప్పలా చూసుకుంటున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి



గెలుపోటములను లెక్కచేయకుండా గడిచిన ఐదేళ్లు ఉత్తర నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పరితపించిన నాయకుడు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు. 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిస్తే ఏమి చేస్తానని హామీ ఇచ్చారో.. పదవిలో లేకపోయినప్పటికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహాయ సహకారాలతో నిజాయితీగా ప్రతి గడపకూ సంక్షేమ పథకాలను అమలు చేశారు. 17 వార్డుల్లో మునుపెన్నడూ లేని విధంగా ఎనలేని అభివృద్ధి పనులు చేపట్టారు. 2019 నుంచి 2024 వరకు నిత్యం ప్రజలతో మమేకమై నిస్వార్థంగా చేసిన సేవలతో ధైర్యంగా ప్రజలను ఓటేయమని ఆయన అడుగుతున్నారు. ఐదేళ్లలో ఏ విధమైన సేవాభావంతో ఉన్నామో.. అంతకు మించి అన్ని విధాల నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా శ్రేయస్సుకోసం పనిచేస్తానని భరోసా కల్పించారు కె.కె.రాజు.
– సీతంపేట

ప్రజలే బలం.. బలగం

వైఎస్సార్‌సీపీ తరఫున 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన కె.కె.రాజు.. టీడీపీ నాయకుడు గంటా శ్రీనివాసరావుపై ఓడినప్పటికీ నాటి నుంచి నేటి వరకు ఉత్తర ప్రజలను కంటికి రెప్పలా చూసుకుంటూ వస్తున్నారు. నిత్యం ప్రజలకు అంటుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ అండగా నిలిచారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా సచివాలయ వ్యవస్థను సమన్వయం చేసుకుంటూ ప్రజలనే తన బలంగా.. బలగంగా మార్చుకున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంతో చేరువ

బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని వైఎస్సార్‌సీపీ ఉత్తర కార్యాలయంలో వారంలో నాలుగైదు రోజులు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారానికి కృషి చేశారన్న పేరు గడించారు కె.కె.రాజు. జీవీఎంసీ ఎన్నికల్లో 17 వార్డులకు గానూ 15 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను కార్పొరేటర్లుగా గెలిపించి పార్టీ అధినాయకత్వం చేత శభాష్ అనుపించుకున్నారు. కరోనా సమయంలో ప్రతి ప్రాంతంలో పర్యటించి వైద్య సేవలు, నిత్యావసర సరకులు ప్రజలకు అందేలా చూసి వారికి మరింత చేరువయ్యారు.

ప్రతి గడపా సందర్శన

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాల ద్వారా ఉత్తర నియోజకవర్గంలోని ప్రతి గడపను రెండు మూడు సార్లు సందర్శించి ప్రజల కష్టాలు, అవసరాలు తెలుసుకుని పరిష్కరించారు. వార్డుల్లో అభివృద్ధి పనులు, మెరుగైన మౌలిక వసతులు కల్పించారు. ఈ క్రమంలో ఐదేళ్లలో సుమారు రూ.435 కోట్లతో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగేలా కృషి చేశారు.

సంక్షేమ ఫలాల అందజేతలో సఫలం

నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూశారు. ఈ ఐదేళ్లలో పథకాల రూపంలో రూ.3,184 కోట్లు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు చేరేలా శ్రమించి ప్రజలకు, పార్టీ నాయకులకు చేరువ కావడంలో సఫలీకృతులయ్యారు. ఎందరో అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా చూశారు. ప్రజలకు అందించిన తోడ్పాటు, వారి కష్టాల్లో ముందుంటూ ఉత్తర నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఎవరంటే కె.కె.రాజు అని చెప్పేలా ప్రజలతో మమేకమయ్యారు. గెలిచిన ఎమ్మెల్యే గంటా, ఓడిన మరో అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు మొహం చాటేసినా.. అన్ని వేళలా ప్రజలకు అండగా నిలిచిన కె.కె.రాజుకు అన్ని వర్గాల ప్రజల నుంచి మద్దతు వెల్లువెత్తుతోంది.

ప్రచార కార్యక్రమాలకు విశేష జనాదరణ

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కె.కె.రాజు నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచార కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు, ఆత్మీయ సమావేశాలకు ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభిస్తోంది. వివిధ పార్టీలు, సంఘాల నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు జరగడంతో ఉత్తరలో కె.కె.రాజు బలం మరింత పెరిగింది.

ప్రజలకు దూరంగా...

- 2019 ఎన్నికల్లో ఓడిపోయాక కనుమరుగైన బీజేపీ అభ్యర్థి
- ప్రజల స్థితిని, సమస్యలను ఏనాడు పట్టించుకోని నేత

'ఉత్తర'ను వెనక్కినెట్టారు

ఉత్తర నియోజకవర్గ అసెంబ్లీ బరిలో నిలిచిన బీజేపీ అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు పరిస్థితి ఘోరంగా ఉంది. 2014 నుంచి 2019 వరకు ఉత్తర ఎమ్మెల్యేగా ఆయన ఉన్నప్పటికీ నియోజకవర్గంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులేవీ చేపట్టలేదు. ఏదైనా ప్రత్యేక ప్రాజెక్టు గాని, కోటి రూపాయల పెట్టుబడులు కాని, ఉపాధి కల్పించే సంస్థలు, విద్యా సంస్థలు, పరిశ్రమలు, కొత్తగా కళాశాలలు, ఆస్పత్రుల ఏర్పాటుకు గానీ ఏనాడు కృషి చేసిన పాపాన పోలేదు.

సమస్యలు పరిష్కరించలేదు..
హామీలు నెరవేర్చలేదు

కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పటికీ వార్డుల్లో రహదారులు, డ్రైయిన్లు తప్ప దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదు. ఉత్తరలో దీర్ఘకాలికంగా ఉన్న కొండవాలు ప్రాంతాల సమస్యల పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ఆయన హయాంలో కొండచరియలు విరిగిపడి మరణాలు సంభవించగా.. రక్షణ చర్యలు చేపడతానని హామీ ఇచ్చారే తప్ప కార్యరూపం దాల్చలేదు.

'టిడ్కో' పేరుతో మహిళలను మోసగించారు

2019 ఎన్నికల ముందు టిడ్కో ఇళ్లు మంజూరు చేస్తామని మహిళలను మభ్యపెట్టి వేలాది రూపాయలు డబ్బులు కట్టించారు. తీరా ఇళ్లు మంజూరు కాకుండానే ఎన్నికలు సమీపించడంతో కేటాయింపు ఆగిపోయింది. నియోజకవర్గానికి 4,500 వరకు టిడ్కో ఇళ్లు మంజూరైతే సుమారు 32 వేల మంది చేత డీడీలు కట్టించి మహిళలను మోసం చేసిన ఘనత సొంతం చేసుకున్నారు.

ప్రజల కష్టాల్లో కానరాలేదు

కరోనా మహమ్మారి విజృంభణతో ఎంతో మంది మృత్యువాత పడ్డారు. వేలాది మంది ఆస్పత్రి పాలయ్యారు. ఆ సమయంలోనూ నియోజకవర్గ ప్రజలకు విష్ణుకుమార్‌రాజు మోహం చాటేశారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు ఇంత పెద్ద కష్టం వస్తే ఎటువంటి సాయం అందించకుండా వారికి దూరంగా గడిపేసిన గొప్ప వ్యక్తిత్వం ఆయనది.

నాడు మొహం చాటేసి.. నేడు బరిలోకి..

2014 ఎన్నికల్లో తన గెలుపునకు కృషి చేసిన టీడీపీ, బీజేపీ నాయకులను, పార్టీ క్యాడర్‌ను సైతం విష్ణుకుమార్ పట్టించుకోలేదు. 2019 ఎన్నికల్లో బీజేపీ తరఫున ఒంటరిగా పోటీ చేసి జనసేన కంటే వెనుకబడి నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నారు. ఎన్నికల్లో పరాజయం కావడంతో తెరమరుగయ్యారు. మళ్లీ 2024 ఎన్నికల్లో టీడీపీ, జనసేనతో కలిసి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడంతోపాటు ప్రచారాల పేరుతో లేనిపోని ఆర్భాటాలు, హడావుడి చేస్తున్నారు. తమ కష్టాల్లో కనిపించని ఈ నేత ఎన్నికల బరిలోకి దిగి.. తనను గెలిపించమని అభ్యర్థించడం విడ్డూరంగా ఉందని జనం నవ్వుకుంటున్నారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఉత్తర నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్వో), డిప్యూటీ కలెక్టర్ డి.అఖిల తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని 275 పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నామని, 193 సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. మే 13న సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నియోజకవర్గంలో చేపట్టిన చర్యలు, ఏర్పాట్ల గురించి శనివారం ఆమె 'సాక్షి'కి తెలియజేశారు.
– సీతమ్మధార

- పోలింగ్ బూత్‌ల వద్ద పటిష్ట భద్రత
- 275 కేంద్రాల్లో సకల సదుపాయాలు
- సీసీ కెమెరాల పర్యవేక్షణలో పోలింగ్
- ఉత్తర ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ అఖల



రిగ్గింగ్, గొడవలకు పాల్పడితే చర్యలు

గతంలో రిగ్గింగ్‌లు, గొడవలు జరిగిన టువంటి పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట చర్యలు చేపట్టాం. ఎవరైనా నిబంధనలు మీరితే ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాం. తనిఖీల్లో రూ.2 కోట్లు పట్టుకున్నాం.

పోలింగ్ బూత్‌లపై ప్రత్యేక దృష్టి

సాక్షి ఇంటర్వ్యూ

నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను ఇప్పటికే పరిశీలించి, ప్రత్యేక దృష్టి సారించాం. అర్బన్ ప్రాంతాల్లో 1,500 ఓటర్లు దాటి 58ఏ, 270ఏ, 88ఏ మూడు బూత్‌లు ఉన్నాయి. వాటిని రెండు భాగాలుగా మార్చి ఓటర్లు ఓట్లు వేసేలా చర్యలు తీసుకున్నాం.

వృద్ధులు, దివ్యాంగులకు సౌకర్యాలు కల్పించాం

పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధులు, దివ్యాంగుల కోసం వీల్‌చైర్లు, కుర్చీలు, నీడ కోసం టెంట్లు, ఫ్యానులు, తాగునీరు వంటి సదుపాయాలు ఏర్పాటు చేశాం.

అభ్యర్థితోపాటు ఏజెంట్‌కు అనుమతి

పోలింగ్ బూత్‌లోకి రాజకీయ పార్టీల అభ్యర్థితో పాటు ఏజెంట్‌కు మాత్రమే అనుమతి ఉంటుంది. సీసీ కెమెరాలు లేని 18 పోలింగ్ కేంద్రాల వద్ద వీడియోగ్రాఫర్ల ద్వారా పోలింగ్‌ను వీడియో తీస్తాం.

ఎన్నికల విధుల్లో అధికారులు

నా(ఆర్వో) పర్యవేక్షణలో ముగ్గురు సహాయ ఎన్నికల అధికారులతోపాటు మూడు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ పనిచేస్తారు. వీరితోపాటు వివిధ శాఖలకు చెందిన ఇతర అధికారులు ఎన్నికల విధుల్లో ఉంటారు.

ఎన్నికల అధికారులను సంప్రదించండి

ఎన్నికల నిర్వహణ వ్యవహారాలపై ఆర్వో అఖిలకు 94411 40194 నంబర్‌లో ఫిర్యాదు చేయవచ్చు. ఏఈవో-1 జి.శ్రీరాంమూర్తిని 98499 03824లో, ఏఈవో-2 ఎస్.శ్రీనివాసరావును 99123 49387లో.. ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ కోరాడ రామలక్ష్మిని 90109 89809లో సంప్రదించవచ్చు.

17 మంది సెక్టార్ ఆఫీసర్ల పర్యవేక్షణ

ఈ నెల 13న సోమవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. పోలింగ్ కేంద్రాల నుంచి 200 మీటర్ల దూరం వరకు ఓటర్లకు తప్ప ఇతరులకు లోపలికి ప్రవేశం ఉండదు. 275 పోలింగ్ కేంద్రాల వద్ద 17 మంది సెక్టార్ ఆఫీసర్లు పర్యవేక్షిస్తుంటారు.

సమస్యలపై పోలీస్ అధికారులకు కాల్ చేయండి

పోలింగ్ బూత్‌ల వద్ద ఎటువంటి గొడవలు జరిగినా.. ఓటర్లను ఎవరైనా ఇబ్బంది పెట్టినా తక్షణమే పోలీస్ అధికారులకు కాల్ చేయండి.

అధికారి పేరు	హోదా	ఫోన్ నంబర్
మెహర్ జయరాంప్రసాద్	ఈస్ట్ ఏసీపీ	94407 96005
ఎస్. రమేష్	ద్వారకా పీఎస్ సీఐ	94409 04332
ఎస్.విజయకుమార్	ఫోర్త్‌టౌన్ సీఐ	94407 96012
భాస్కరరావు	ఐదో పట్టణ సీఐ	94407 96022
చక్రధర్‌రావు	ఎయిర్‌పోర్ట్ పీఎస్	94409 04350

వైఎస్సార్‌సీపీకే ఉత్తరాంధ్ర యాతల మద్దతు

తాటిచెట్లపాలెం: వైఎస్సార్‌సీపీకి, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఉత్తరాంధ్ర యాత సంక్షేమ, సాంస్కృతిక సేవా సంఘం అధ్యక్షుడు పిల్లి నూకరాజు చెప్పారు. నరసింహనగర్‌లోని ఆయన నివాసంలో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక తమ సేవా సంఘం ఆధ్వర్యంలో సాధించిన ఫలితాలను వివరించారు. సీఎంకు తెలిపిన ప్రతిపాదనల్లో సుమారు ఏడు సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలోని 31 వేల జనాభా కలిగిన యాతలకు ఏటా రూ.45 కోట్ల నుంచి రూ.50 కోట్ల లబ్ధి చేకూర్చారని, వైఎస్సార్ బీమా కింద రూ.10 లక్షల మంజూరు చేసిన ఏకైక సీఎం జగన్ అని అభినందించారు. రాష్ట్ర యాత వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లి సుజాత, అసోసియేషన్ ప్రతినిధులు గొడ్డి కన్నారావు, సంపంగి మంగరాజు, బసరమాని ఈశ్వరరావు, సిమ్మా గోవింద్, గురుమూర్తి, రమణమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిల్లి నూకరాజు

ప్రచారంలో 'ఫ్యాన్' దూకుడు

- 'ఉత్తర'లో హోరెత్తించిన బైక్ ర్యాలీ



కె.కె.రాజు ఆఖరి రోజు నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు,



ప్రచార రథంపై భారీ ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి



కె.కె.రాజుకు విజయ తిలకం దిద్దుతున్న కార్పొరేటర్ సాది పద్మారెడ్డి

సీతమ్మధార: సార్వత్రిక ఎన్నికల ప్రచారం చివరి రోజు శనివారం ఉత్తర నియోజకవర్గంలో 'ఫ్యాన్' దూసుకుపోయింది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ఆధ్వర్యంలో 500 బైక్‌లతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి, బొత్స ఝాన్సీలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు పాల్గొని పార్టీ శ్రేణులను ఉత్సాహ పరిచారు. అడుగడుగునా మహిళలు హారతులిచ్చారు.

బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని ఉత్తర పార్టీ కార్యాలయం వద్ద కె.కె.రాజు గుర్రంపై ఎక్కి ప్రజలకు అభివాదం చేశారు. పార్టీ ఆఫీస్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ సీతమ్మధార అల్లూరి సీతారామరాజు జంక్షన్, రైతుబజార్, సత్యం జంక్షన్, గురుద్వారా, సీతంపేట, సాక్షి ఆఫీస్ రోడ్డు, మహారాణి పార్లర్, తాటిచెట్లపాలెం 80 ఫీట్ రోడ్డు, కంచరపాలెం మెట్టు, ఊర్వశి జంక్షన్, మర్రిపాలెం, మారియట్ హోటల్, మురళీనగర్, బర్మాక్యాంప్, ఊర్వశి హైవే రోడ్డు, తాటిచెట్లపాలెం సర్వీస్ రోడ్డు మీదుగా సాగి కైలాసపురం వద్ద ముగిసింది.

బొత్స ఝాన్సీ, కె.కె.రాజులను అఖండ మెజారిటీతో గెలిపించండి

ఈ సందర్భంగా ఎంపీ గొల్ల బాబూరావు మాట్లాడుతూ 76 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఎవరూ చేయనంత విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల ముంగిటకే అందించిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.10 కోట్లు నగరంలో పలు అభివృద్ధి పనుల కోసం వెచ్చిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా కె.కె.రాజును, ఎంపీగా బొత్స ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఎంతో అభివృద్ధి చేశా.. దీవించండి

కె.కె.రాజు మాట్లాడుతూ తనతో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు తప్పుడు ప్రచారాలు చేస్తూ.. ఇన్‌కంటాక్స్ దాడులు చేయిస్తున్నాడని మండిపడ్డారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న ఆయన ఏ అభివృద్ధి చేయలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహకారంతో ఉత్తర నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, ప్రతి ఇంటికి తాగునీటి సదుపాయం కల్పించామని తెలిపారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని ప్రజలకు కె.కె.రాజు కోరారు.

విశాఖ రాజధానితోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి

బొత్స ఝాన్సీ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలని సదుద్దేశంతోనే విశాఖను పరిపాలన రాజధాని చేయడానికి సీఎం వైఎస్ జగన్ నిర్ణయించారన్నారు. ఎన్నికల అనంతరం విశాఖలోనే ఆయన ప్రమాణ స్వీకారం చేస్తారని చెప్పారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, పార్టీ ఉత్తర ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, బాణాల శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బొత్స ఝాన్సీ, కె.కె.రాజులకు గజమాలతో సత్కారం

కంచరపాలెం: వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజులకు మద్దతుగా చేపట్టిన ర్యాలీలో 46వ వార్డు కైలాసపురం కూడలిలో వారిని డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను ఆయన అభ్యర్థించారు.

సుపరిపాలనకు ఓటేయండి

మర్రిపాలెం: జీవీఎంసీ 51వ వార్డులో శనివారం ఉదయం చివరి రోజు ప్రచారం నిర్వహించారు. ఏకలవ్య కాలనీలో ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణతో కలిసి నమూనా ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానాన్ని స్థానికులకు వివరించారు. అభివృద్ధి, సంక్షేమం అందించిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అని, మళ్లీ సుపరిపాలన కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కె.కె.రాజు విజ్ఞప్తి చేశారు.


కంచరపాలెం: జీవీఎంసీ 55వ వార్డు గాంధీనగర్‌లో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ఇంటింటా నమూన ఈవీఎం చూపుతూ ఫ్యాన్ గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. కార్పొరేటర్ కె.శశికళ, ఎన్నికల పరిశీలకుడు బ్యాకీ శ్యామ్‌కుమార్‌రెడ్డి, వార్డు అధ్యక్షుడు కాయిత పైడి రత్నాకర్ యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు శీరపు దివాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

జగన్‌తోనే రజకులకు న్యాయం

సీతమ్మధార: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే రజకులకు న్యాయం జరిగిందని రాష్ట్ర రజక సంఘాల నాయకులు పాతపాటి అంజిబాబు, పొన్నాడ మోహన్‌రావు తెలిపారు. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం జగన్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను చేరవేయడం ద్వారా రాష్ట్ర ప్రజలు ఆదరాభిమానాలు చూరగొన్నారని, రజక కులస్తులకు అన్ని విధాల సమన్యాయం చేశారని, రజకులమంతా జగన్ వెంటే ఉన్నామన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజును కలిసి మద్దతు తెలిపారు. విశాఖ జిల్లా రజక సంఘాల అధ్యక్షులు కోడూరి సత్యనారాయణ, యువశ్రీ పాల్గొన్నారు.


కె.కె.రాజుకు మేదర సంఘం మద్దతు

సీతమ్మధార: వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజుకు కంచరపాలేనికి చెందిన మేదర సంఘం మద్దతు తెలిపింది. శనివారం బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో మేదర సంఘం నాయకులు కె.కె.రాజుకు సంపూర్ణ మద్దతు తెలిపి వారి సమస్యలపై వినతిపత్రం అందించారు. ఎన్నికల అనంతరం వాటికి తప్పక పరిష్కరిస్తానని కె.కె.రాజు హామీ ఇచ్చారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, సీనియర్ నాయకుడు జి.వి.రవిరాజ్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న రజక సంఘాల నాయకులు అంజిబాబు, మోహన్‌రావు

ప్రచార పర్వం



బైక్ ర్యాలీలో కె.కె.రాజు ప్లకార్డుతో అభిమాని – సీతమ్మధార



వైఎస్సార్‌సీపీ గెలవాలని మర్రిపాలెం మసీదు వద్ద ప్రచారం చేస్తున్న పార్టీ మైనారిటీ సెల్ విభాగం కార్యదర్శి షేక్ బాబ్జి, ముస్లింలు – మర్రిపాలెం